డెంగీ మరణాలు లేవు

- జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి

ధర్మారం,జూలై 23: జిల్లాలో డెంగీ లక్షణాలతో మరణాలు సంభవించలేదని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి వెల్లడించారు. పత్తిపాక పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి హాజరైన ఆయన మాట్లాడారు. జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 46 మందికి డెంగీ జ్వరాలు సోకినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. పత్తిపాకలో 12 మందికి డెంగీ సోకినట్లు వెల్లడించారు. కానీ డెంగీతో పాటు ఇతర జ్వరాలతో మరణాలు సంభవించిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు. ప్రజలు పరిసరాల శుభ్రతపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. కాగా జిల్లాలోని ప్రజలంతా ప్రస్తుత వాన కాలం సీజన్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వర లక్షణాలు ఉంటే గ్రామాలలోని వైద్య సిబ్బందిని సంప్రదించడం లేదా తీవ్రత ఎక్కువగా ఉంటే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. జ్వరాల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని ఆయన సూచించారు.

పత్తిపాకలో అదుపులోకి రాని జ్వరాలు

- ఇప్పటికే 12 మందికి డెంగీ సోకినట్లు నిర్ధారణ
- ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న బాధితులు
- జ్వరాల బారిన పడిన ఇద్దరు అంగన్‌వాడీ టీచర్లు
- గ్రామంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు

ధర్మారం, జూలై23: మండలంలోని పత్తిపాకలో జ్వరాలు అదుపులోకి రావడం లేదు. మూడు వారాల నుంచి ఈ గ్రామంలో జ్వరాలు ప్రబలుతున్నాయి. ఇప్పటికే 12 మందికి డెంగీ బాధపడుతున్నట్లు నిర్ధారణ అయ్యింది. జ్వరాల బారిన పడిన వారిలో ఇద్దరు అంగన్‌వాడీ టీచర్లూ ఉన్నారు. ఒక అంగన్‌వాడీ టీచర్ కరీంనగర్‌లో చికిత్స పొందుతున్నారు. నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేసినా జ్వరాలు తగ్గుముఖం పట్టడం లేదు. బాధితులు కరీంనగర్‌కు వెళ్లి ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స చేయించుకుంటున్నారు. అక్కడ చికిత్స పొందుతున్న వారిలో 12 మందికి డెంగీ సోకినట్లు వైద్యులు నిర్ధారించారు. గ్రామంలో జ్వరాలు అదుపులోకి రాకపోవడంతో అక్కడి పరిస్థితిని తెలుసుకోవడానికి ఈనెల 20న ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్‌తో కలిసి గ్రామంలో పర్యటించా రు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం గ్రామంలో వైద్యశిబిం నిర్వహించారు. పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన వైద్యశాల నుంచి డాక్టర్లు లావణ్య, స్వరూప్ కిరణ్, ఆర్‌బీఎస్‌కే డాక్టర్ యాదగిరి, నంది మేడారం పీహెచ్‌సీ డాక్టర్ సుస్మిత, కటికనపల్లి సబ్ సెంటర్ పల్లె డాక్టర్ గౌతమ్, ఆయుర్వేద డాక్టర్ అమర్‌నాథ్ రోగులను పరీక్షించారు. సుమారు 210 మందిని పరీక్షించారు. జ్వర లక్షణాలు ఉన్న 96 మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. 11 మందికి జ్వరాలు ఎక్కువగా ఉండడంతో వారిని నంది మేడారంలోని పీహెచ్‌సీకి పంపించారు. ఈ శిబిరంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి అంజయ్య,హెల్త్ సూపర్ వైజర్లు జయ, జీవరాణి, హెల్త్ అసిస్టెంట్ దామోదర్ రెడ్డి, పీహెచ్ఎన్ విజయ లలిత స్థానిక ఏఎన్ఎంలు సూర మల్లలక్ష్మి, సుజాత, కరుణ, అరుంధతి, మృణాళిని, ల్యాబ్ అసిస్టెంట్ రమేశ్, అభిషేక్,ఓఎస్‌డీ మల్లేశం, ఆశ కార్యకర్తలు సేవలు అందించారు.

ధర్మారం : మహిళ ను పరీక్షిస్తున్న డాక్టర్ సుస్మిత

మంచం పట్టిన పెంచికల్‌పేట

కమాన్‌పూర్, జూలై 23: మండలంలో చికున్ గున్యా కలవరపెడుతున్నది. పెంచికల్ పేట గ్రామం అదే వ్యాధి లక్షణాలతో మంచం పట్టింది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో పారిశుధ్యం లోపించి విష జ్వరాలు ప్రబలుతున్నాయి. దీనితో పెంచికల్ పేటలో పదుల సంఖ్యలో చికున్ గున్యా బారిన పడడంతో గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. మరికొన్ని గ్రామాల్లోనూ విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. పెంచికల్‌పేటలో పరిస్థితి మరింత తీవ్ర స్తాయికి చేరుకోకముందే వైద్య సహాయక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గర్భిణుల పట్ల వైద్యులు శ్రద్ధ చూపాలి

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఎలిగేడు, జూలై 23: గర్భిణుల పట్ల వైద్యారోగ్య సిబ్బంది శ్రద్ధ చూపాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. మండలంలోని బురహన్‌మియాపేట, ఎలిగేడు, సుల్తాన్‌పూర్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యాప్రమాణాలను పరీక్షించారు. ఉత్తమ ఫలితాల సాధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అనంతరం సుల్తాన్‌పూర్, ఎలిగేడు ఆరోగ్య ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. మండల వైద్యారోగ్య సిబ్బందితో ఎలిగేడులో సమావేశమై పలు సూచనలు చేశారు. ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు.ఎంపీడీవో కార్యాలయంలో ఐకేపీ సిబ్బందితో సమావేశమయ్యారు. కార్యక్రమంలో మండల వైద్యురాలు నిస్సీక్రిష్టినా, వైద్యారోగ్య సిబ్బంది, ఆయా కార్యాలయాల అధికారులు సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి సాయం

జ్యోతినగర్, జూలై 23: గర్రెపల్లిలోని నిరుపేద ఎంబీబీఎస్ విద్యార్థి కొత్తూరు ఆదిత్యకు ఎన్టీపీసీకి చెందిన శ్రీ సీతారామ సేవాసమితి ఆధ్వర్యంలో రూ. 10వేలు సాయం అందించారు. మంగళవారం ఆదిత్య ఇంటికి వెళ్లిన సేవాసమితి సభ్యులు ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరరానికి గాను సాయం అందజేశారు. చదువు పూర్తయ్యే వరకు ఏటా రూ. 10వేల సాయం అందజేస్తామని వివరించారు. శ్రీ సీతారామ సేవాసమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, శ్రీరామోజు చంద్రమౌళి, కంది సుజాత, మందల రామాదేవి, మేడగొని స్వప్న, గాదం సరిత, లక్ష్మీ, పిట్టల చంద్రకళ, విద్యార్థి కుటుంబ సభ్యులు ఉన్నారు.

కూలిన ఇంటి పైకప్పు

ముత్తారం, జూలై 23: వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని కాసర్లగడ్డకు చెందిన అలుగం సమ్మయ్య ఇంటి పైకప్పు ఒక్కసారిగా కూలింది. ఈ సంఘటనలో కుటుంబ సభ్యులకు లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. నిరుపేదలమైన తమకు ప్రభుత్వం సహాయ అందించాలని సమ్మయ్య కోరారు.

కొనసాగుతున్న ఇంటింటా జ్వర సర్వే

సుల్తానాబాద్, జూలై, 23: విష జ్వరాలు ప్రబలుతున్న దృష్ట్యా సుల్తానాబాద్‌లో ఇంటింటా జ్వర సర్వే నిర్వహించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేశామని గర్రెపల్లి పీహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అనుదీప్ తెపారు. పట్టణంలోని 6, 9వ వార్డుల్లో వైద్య శిబిరం నిర్వహించారు. 74 మందికి పరీక్షలు ఆరోగ్య పరీక్షలు చేసి జ్వర పీడితులను వైద్య శిబిరానికి తరలించారు. 2130 ఇండ్లలో పరీక్షలు నిర్వహించి ఇప్పటివరకు 62 మంది జ్వర పీడితులను గుర్తించారు. కార్యక్రమంలో డాక్టర్ సింధూజ, సూపర్ వైజర్ వెంకట్ రెడ్డి, డీ రోజా, ఏఎన్ఎం సరస్వతి, వార్డు ఆఫీసర్ వినోద్, శ్రావణ్, మరియమ్మ, దామెర రమాదేవి, ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, జూలై23: ఇద్లాపూర్‌లో కూనారం ప్రభుత్వ దవాఖాన వైద్య బృందం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. హెచ్ఈవో ఆరెల్లి లక్ష్మణ్ , వైద్య సిబ్బంది గ్రామంలో తిరుగుతూ ఇండ్లలోని నిల్వ ఉన్న నీటిని పారబోశారు. ఇక్కడ ఏఎన్ఎం కవిత, ఆశ కార్యకర్త జ్యోతి, హెచ్ఎం దాసు, అంగన్‌వాడీ టీచర్ శారద, ఆయా త్రివేణి ఉన్నారు.

రామగుండం కార్పొరేషన్‌లో..

కోల్‌సిటీ, జూలై 23: కరీంనగర్ మెడికవర్ దవాఖాన సహకారంతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, కమిషనర్ సీ.హెచ్ శ్రీకాంత్‌లు శిబిరాన్ని ప్రారంభించారు. మెడికవర్ వైద్యులు వేణుగోపాల్, నాగరాజు దాదాపు 300 మంది కార్మికులకు పరీక్షలు చేసి, మందులు అందించారు. కార్యక్రమంలో మెడికవర్ హెడ్ గుర్రం కిరణ్, కార్పొరేషన్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ మధుకర్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, హరీశ్, యూనస్ పాల్గొన్నారు.

ముత్తారం, జూలై 23: పోతారంలో హోమియోపతి డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం బదిలీపై వెళ్తున్న డాక్టర్ శ్రీవాణిని సన్మానించారు. హెల్త్ సూపర్‌వైజర్ వీరేశం, ఇక్కడ మాజీ సర్పంచ్ నెత్తేట్ల మహేందర్, కార్యదర్శి జైపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ దూమాల శ్రావణ్, సీఏ జ్యోత్స్న పాల్గొన్నారు.

సౌత్ ఏషియన్ కరాటే పోటీల్లో ప్రతిభ

మంథని, జూలై 23: ఈ నెల 18 నుంచి 22 వరకు భూటాన్ లో జరిగిన సౌత్ ఏసియన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో మంథనికి చెందిన పైడిపాటి బాబీవర్మ ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచాడు. ఆగస్టులో ఫిలిప్పీన్స్‌లో నిర్వహించనున్న ఏషియన్ కరాటే ఛాంపియన్ షిప్‌కి ఎంపికైనట్లు జేకేఏ షోటోకాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇన్‌స్ట్రక్టర్ కోండ్ర నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా బాబీవర్మను తెలంగాణ కరాటే ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇండియా కోచ్ కోండ్రు కీర్తన్, జేకేఏ సౌత్ జోన్ ఇన్‌చార్జి రాపోలు సుదర్శన్, తెలంగాణ కియో ట్రెజరర్ మల్యాల రామస్వామి, జోనల్ ఇన్‌స్ట్రక్టర్ నూకల బానయ్య, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్, కరాటే మాస్టర్లు అభినందించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కమాన్‌పూర్, జూలై 23: మండల కేంద్రానికి చెందిన రెడ్డి అభిలాష్, కిష్టంపల్లెకు చెందిన గుంజపడుగు నర్సయ్య ఇటీవల మృతి చెందారు. మంగళవారం బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. మృతుల చిత్రపటాలపై పూజలు చల్లి నివాళులర్పించారు. కమాన్‌పూర్‌కు చెందిన బీఆర్ఎస్‌వై నాయకుడు మార్త సుధాకర్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నీలం సరిత, బీఆర్ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్, రాజనర్సు, ఎల్లయ్య, మహేందర్, బాపు, రాయమల్లు, మల్లయ్య, కూసన శంకర్ తోట రాజ్‌కుమార్, సాన సురేశ్ పాల్గొన్నారు.

కమాన్‌పూర్ వైద్య సిబ్బంది బదిలీ

కమాన్‌పూర్, జూలై 23: కమాన్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది బదిలీ అయ్యారు. వైద్యాధికారి అశోక్‌కుమార్ గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు బదిలీ అయ్యారు. సీహెచ్‌వో ప్రతాప్‌రెడ్డి, వైద్య సిబ్బంది గ్రేస్, మణి, హెల్త్ సూపర్‌వైజర్స్ సుమతి, కృపవారం, జూలపల్లి ఏఎన్ఎం వినోద, ఆఫీస్ సబార్డినేట్ అజాజ్ బదిలీ అయ్యారు. వీరి స్థానంలో కొత్తగా నియమితులైన వారు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

గ్యారెంటీలు అమలు చేసే దాకా పోరాటం

మంథని రూరల్, జూలై 23: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేసే దాకా పోరాటం చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి తెలిపారు. సూరయ్యపల్లి పంచాయతీ పరిధిలోని బీఎస్ ఫంక్షన్ హాల్ లో బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్వతాలు, గోటిముక్కుల సురేశ్ రెడ్డి ,హనుమంత్ గౌడ్, మాజీ జడ్పీటీసీలు చల్ల నారాయణ రెడ్డి, కందుల సంధ్యారాణి, సీనియర్ రాష్ట్ర నాయకులు అరు ముల్ల పోచం,క్యాతం వెంకటరమణ, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

రామగిరి, జూలై 23: ఓసీపీ-2 గని ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని టీబీజీకేఎస్ ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య కోరారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ వెంకన్నను మంగళవారం కలిసి విన్నవించారు. రక్షణ చర్యల వైఫల్యం వల్ల జరిగిన ప్రమాదానికి బాధ్యులైన అధికారులను విడిచిపెట్టవద్దన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ సభ్యులు శ్రీకాంత్ రావు, బొడ్డు వినయ్, గండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నెరవేరిన తండా వాసుల కల

పాలకుర్తి:జూలై23: పాలకుర్తి మండలం భామ్లనాయక్‌తండా పరిధి రాజీవ్ తండావాసులు వ్యవసాయపనులు, అడవికి శీత్లా భవాని వేడుకలకు గుట్టకు వెళ్లేందుకు శ్రీరాంసాగర్ కాల్వ అడ్డుగా ఉండేది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాజామాజీ సర్పంచ్ బదావత్ రాజునాయక్ తండా వాసులు కాల్వపై నుంచి వేళ్లేందుకు రూ. 50 వేలు వెచ్చింది వంతెన నిర్మాణం చేయించారు. ఈ ఏడాది వంతెన నిర్మాణం చేయడంతో మార్గం సుగమమైంది. దీంతో తండావాసులు సంతోషం హర్షం వ్యక్తం చేశారు. శీత్లాభవాని వేడుకలను బసంత్ నగర్ ఎస్ఐ. స్వామి పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు జ్యోతిశంకర్, తిరుపతి, మధు, పుల్‌చంద్, చందునాయక్, సమ్మయ్య, గట్టయ్య, తిరుపతి, సంపత్, సురేశ్, కిషన్, భోజ్యానాయక్, సారయ్య, పున్నంచంద్ పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాల్వపై బదావత్ నిర్మించిన పుట్‌బోర్డు వంతెన

మొక్కల పంపిణీ

గోదావరిఖని/జ్యోతినగర్, జూలై 23: వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా మంగళవారం 42వ డివిజన్‌లో కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్ రకాలను మొక్కలు పంపిణీ చేశారు. ఇక్కడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడెపు దశరథం, ఆర్పీ పద్మ, అధ్యక్షురాలు హేమలత, శ్రీకల, ఏఎన్ఎం స్వప్న, సుజాత, వాసవి, స్రవంతి, మీనాక్షి, సౌజన్య, లావణ్య ఉన్నారు. నగరంలోని 20వ డివిజన్‌లో కార్పొరేటర్ కస్నూరి సతీశ్‌కుమార్ మొక్క లు అందజేశారు. ఇక్కడ ఆర్పీ కే శ్వేత, కే స్వరూప, ఎం అనూష, ఎండీ ఆబేద, ఎం అపర్ణ, ఆర్ స్వాతి, తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ధర్మారం,జూలై23: ధర్మారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నైట్ వాచ్‌మెన్,హెడ్ కుక్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో ఛాయాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాచ్‌మెన్ పోస్టుకు ఏదేని గుర్తింపు పొందిన సెక్యూరిటీ ఏజెన్సీ నుంచి శిక్షణ పొంది ఉండాలని, హెడ్ కుక్ పోస్టుకు 5 లేదా 6 సంవత్సరాలు వంట చేసిన అనభవం ఉండాలని పేర్కొనారు. ఆసక్తి గల మహిళలు తమ బయోడేటాతో పాటు ఆధార్, కులం,నివాస ధ్రువీకరణ పత్రాలు, ఎస్సెస్సీ మెమో, స్టడీ సర్టిఫిట్లను జతచేసి కేజీబీవీలో ఈనెల 27న సాయంత్రం 4 గంటల్లో అందజేయాలని సూచించారు.

ఏడుగురి బైండోవర్

ముత్తారం, జూలై 23: నాటు సారా విక్రయించిన ఏడుగురిని తహసీల్దార్ సుమన్ ఎదుట మంథని ఎక్సైజ్ ఎస్ఐ సాయి కుమార్ మంగళవారం బైండోవర్ చేశారు. మండలంలోని అడవి శ్రీరాంపూర్, లక్కారం, జిల్లలపల్లి, రామకృష్ణాపూర్ లో వీరు నాటు సారా కాచి అమ్ముతున్నట్లు గుర్తించి వీరిని బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కాంట్రాక్ట్ సిబ్బందికి రూ. 30లక్షల బీమా

గోదావరిఖని, జూలై 23: సింగరేణి కాంట్రాక్ట్ సిబ్బందికి రూ. 30లక్షల ప్రమాద బీమాను సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్ ప్రకటించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సీఎండీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మిల సంక్షేమంపై సంస్థ డైరెక్టర్లు, ఏరియా జీఎంలతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సింగరేణిలో పనిచేస్తున్న దాదాపు 25వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు వీలుగా రూ. 30లక్షల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ బీమా సదుపాయం వర్తించడానికి ప్రతీ కాంట్రాక్ట్ ఉద్యోగికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో శాలరీ అకౌంట్ కలిగి ఉండాలన్నారు.ప్రతి ఒక్కరి ఖాతాలో సీఎంపీఎఫ్ జమ చేసేలా చర్యలు, ఆగస్టు నుంచి వెబ్ పోర్టల్ ద్వారా కాంట్రాక్ట్ సిబ్బంది మాస్టర్ల బుకింగ్‌పై సమీక్షించారు. ఇక్కడ సంస్థ డైరెక్టర్లు ఎన్‌వీకె శ్రీనివాస్, జీ వెంకటేశ్వర్‌రెడ్డి, కార్పొరేట్ జీఎంలు జీ దేవేందర్, తదితరులు ఉన్నారు.

ప్రమోషన్లు కల్పించాలని వినతి

సింగరేణిలో 190 మాస్టర్లు నిండి న బదిలీ వర్కర్స్‌కు జనరల్ మజ్దూర్‌గా ప్రమోషన్ లేటర్స్ ఇవ్వాలని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ సింగరేణి సీఎండీకి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్ సింగ రేణి భవన్‌లో సీఎండీ బలరాం నాయక్‌ను కలిసి విన్నవించారు.

డీఎస్సీకి 360 మంది హాజరు

పెద్దపల్లి కమాన్, జూలై 23 : ఉపాధ్యాయ నియామకాల కోసం జిల్లాలో నిర్వహిస్తున్న డీఎస్సీ-2024 పరీక్షకు మంగళవారం 360 మంది అభ్యర్థులు హాజరైనట్లు డీఈవో డీ మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో పేర్కొన్నారు.

స్థానికులకే బూడిద టెండర్ ఇవ్వాలి

జ్యోతినగర్, జూలై 23: ఎన్టీపీసీ రిజర్వాయర్‌పై ఉన్న బూడిద టెండర్ స్థానికులకే ఇవ్వాలని ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాల ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. బూడిద టెండర్‌ను ఆన్‌లైన్ ద్వారా చేపట్టడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూ ఆదేశాల మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రిజర్వాయర్‌పై ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బూడిద టెండర్‌ను ప్రభావిత ప్రాంతాల వారికి ఇవ్వకుండా ఆన్‌లైన్ టెండర్‌తో కట్టబెట్టాలని చూస్తే ఊరుకోబోమని తెలిపారు. వెంటనే ఆన్‌లైన్ టెండర్ పక్రియను రద్దు చేసి, ప్రభావిత గ్రామాల వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. సొసైటీలు ఏర్పాటు చేసి, ప్రజల ద్వారానే బూడిద రవాణా చేపట్టాలన్నారు. ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులను ఈ ప్రాంత అభివృద్ధికి అధికంగా కేటాయించి, స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

విధులు.. డెలివరీ..రెండూ అక్కడే

- సర్కారు దవాఖానలో బిడ్డకు జన్మనిచ్చిన మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్

అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలతను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 23: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సర్కారు దవాఖానలను బలోపేతం చేయడంతో ఇప్పటికీ మెరుగైన వైద్యం అందుతోంది. ఇందుకు ఉదాహరణగా ఇటీవల గోదావరిఖని ప్రభుత్వ జనరల్ దవాఖానలో జరిగిన డెలివరీని తీసుకోవచ్చు. అక్కడే ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీలత ఇదే దవాఖానలో ఈ నెల 10న ఆడబిడ్డకు జన్మనిచ్చి రోగుల్లో ఆత్మవిశ్వాసం నింపింది. ఏడాది క్రితం నుంచి ఈ దవాఖానలో విధులు నిర్వహిస్తున్న ఈమె ఇప్పటి వరకు జిల్లాలోని ఫోరెన్సిక్ మెడికల్ విభాగంలో ఏకైక వైద్యురాలు. భర్త తరుణ్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ప్రభుత్వ దవాఖానలో సకల వసతులు, సౌకర్యాలు చూసి తొమ్మిది నెలలుగా ప్రతి నెలా పరీక్షలు నిర్వహించుకున్నది. అయితే, శ్రీలతకు హైరిస్క్ వైద్యం కావడంతో డెలివరీ సమయంలో ఇతర విభాగాల వైద్యుల వద్దకు వెళ్తే ఇబ్బంది పడాల్సి వస్తుందని ఇక్కడే ఈ నెల 9న అడ్మిట్ అయ్యింది. 10న గర్భకోశ విభాగ అధిపతి ఆర్ అరుణ, వైద్యురాలు స్వాతి ఆధ్వర్యంలో ఆపరేషన్ చేయగా మూడు కిలోల పాపకు తొలి కాన్పుగా శ్రీలత జన్మనిచ్చింది. తల్లీ, బిడ్డ క్షేమంగా ఉండడంతో ఈ నెల 18న దవాఖాన నుంచి డిశ్చార్జి అయ్యారు. జనరల్ దవాఖానలో పనిచేస్తూ అక్కడే డెలివరీ చేయించుకున్న శ్రీలత ఆదర్శంగా నిలవడంతో ఆమెతోపాటు ఆమె భర్త తరుణ్‌ను మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమ బిందుసింగ్, దవాఖాన సూపరింటెండెంట్ దయాశ్‌సింగ్ అభినందించారు.

అనాథ పిల్లలకు సాయం అందజేత

కాల్వశ్రీరాంపూర్, జూలై23: ఆశన్నపల్లెకు చెందిన అనాథలైన మంద అభిలాష్, మంద మనీషా లకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రూ.5వేలు, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి లు రూ.5వేల ఆర్థిక సాయం అందించినట్లు గ్రామస్థులు తెలిపారు. అభిలాష్, మనీషా ల తండ్రి మంద అయిలయ్య ఆరు నెలల క్రితం క్యాన్సర్‌తో చెందగా, తల్లి భాగ్య ఇటీవల అనారోగ్యం బారిన పడి మృతి చెందింది. తల్లి దండ్రుల మృతితో ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. వారికి ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంపీ బాధిత పిల్లలకు రూ.5వేలు, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి రూ.5వేలు పంపించగా గ్రామస్తులు వారికి అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

పర్యావరణ హిత డివిజన్‌గా తీర్చిదిద్దుదాం

కోల్‌సిటీ, జూలై 23: రామగుండం కార్పొరేషన్ పరిధిలో 33వ డివిజన్‌ను పర్యావరణ హిత డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామగుండం కమిషనర్ శ్రీకాంత్ సూచనలతో మంగళవారం డివిజన్‌లో వన మహోత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ ఇంటింటికి వెళ్లి మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈవర్షాకాలంలో మొక్కలను తమ ఇంటి పరిసరాల్లో నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. అనంతరం ప్రజలతో కలిసి డివిజన్‌లో రోడ్ల పక్కన మొక్కలు నాటారు. ఆర్‌పీలు రాజకుమారి, సంస్కృత, విజయ, సూపర్‌వైజర్ రాజబాబు, మహిళలు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

పశువైద్యాధికారికి సన్మానం

ఓదెల, జూలై 23: కొలనూర్ పశువైద్యాధికారి డాక్టర్ మౌనిక కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌కు బదిలీ జరిగింది. బదిలీపై వెళ్తున్న డాక్టర్‌ను కొలనూర్, పరిసర ప్రాంత రైతులు, గొర్లకాపర్లు మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఐకి సన్మానం

ధర్మారం,జూలై 23: ధర్మారం ఠాణాలో ఏఎస్ఐగా పనిచేస్తున్న కడార్ల వేణుగోపాల్ ఎస్సైగా ఉద్యోగోన్నతి పొందారు. సోమవారం రామగుండం కమిషనరేట్‌లో ఎస్సైగా పదోన్నతి సాధించిన వారికి అభినందన కార్యక్రమంలో ఏర్పాటు చేసి ఎస్సై వేణుగోపాల్ కు స్టార్ ను సీపీ శ్రీనివాస్ పెట్టారు. ఎస్ ఐగా పదోన్నతి పొందిన వేణుగోపాల్‌ను మంగళవారం ధర్మారం ఠాణాలో సన్మానించారు.

విధుల్లో చేరిన కార్యదర్శులు

పెద్దపల్లి రూరల్, జూలై 23: జిల్లాల ఇటీవల పెద్ద ఎత్తున పంచాయతీ కార్యదర్శులు బాధ్యలు స్వీకరించిన విషయం తెలిసిందే. పెద్దపల్లి మండలంలోని 30 పంచాయతీల్లో ప